RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అక్షరనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 160 | శుక్రవారం 23 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## మా ప్రభుత్వంలో ముదిరాజ్‌లను

# భాగస్వాములను చేసే బాధ్యత నాది

తమ ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత తనదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నాడు ఎన్టీఆర్ రూ.2లకు కిలో బియ్యం ఇస్తే.. తాము సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. 3.48 కోట్ల మందికి నేడు సన్నబియ్యం ఇస్తు న్నామని చెప్పుకొచ్చారు. ఈరోజు (శుక్రవారం) హైదరాబాద్‌లో పండగ సాయన్న జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని తెలిపారు. ముదిరాజులు విశ్వసనీయమైన వారని కొనియాడారు. స్వాములు తన భూమిని ఆక్రమించుకొన్నప్పుడు పండుగ సాయన్న ఎదురుతిరిగారని తెలిపారు. జాం హయాంలో దొరలు పేదలభూమి ఆక్రమిస్తుంటే పేదలకు అండగా పండగ సాయన్న నిలిచారని ప్రశంసించారు.

వార్త 2లో



నాడు ఎన్టీఆర్ రూ.2లకు కిలో బియ్యం ఇస్తే.. తాము సన్నబియ్యం ఇస్తున్నాం

3.48 కోట్ల మందికి నేడు సన్నబియ్యం ఇస్తున్నాం

కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులే

ముదిరాజులు విశ్వసనీయమైన వారు పేదలకు అండగా పండగ సాయన్న నిలిచారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## నేను ట్రావెల్ ఏజెంట్ కాదు..

# రాహుల్ వియత్నాం పర్యటనపై శశి థరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు..

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వియత్నాం పర్యటన రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసనలు కొనసాగిస్తున్న వేళ రాహుల్ విదేశీ పర్యటనకు వెళ్లారంటూ బీజేపీ విమర్శలు గుప్పించింది. ఇదే అంశంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌ను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆయన ఆసక్తికర సమాధానం ఇచ్చారు.

2



# తైక్వాండో పోటీల్లో పాల్గొన్న మణిపూర్ సీఎం ఖేమ్‌చంద్!

## 2047 నాటికి వికసిత్ భారత్‌ను

# నిర్మించాలి: వెంకయ్య నాయుడు



దేశ ప్రజలందరికీ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అలాయ్ బలాయ్, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆకలి, దప్పులు లేని సమాజాన్ని నిర్మించడంతో పాటు అవినీతికి, అఘాయిత్యాలకు తావులేని దేశంగా భారత్‌ను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. గతంలో భారతీయుల మధ్య ఉన్న విభేదాలను బ్రిటిష్ పాలకులు తమకు అనుకూలంగా మలుచుకుని దేశాన్ని పాలించారని, ఆ క్రమంలో మన సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీశారని గుర్తుచేశారు. అందువల్ల ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

## కులమతాలకు అతీతంగా

# కలిపే వేదిక.. అలాయ్ బలాయ్: బండారు దత్తాత్రేయ



కులమతాలు, రాజకీయాలు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చే కార్యక్రమమే అలాయ్ బలాయ్ అని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తుల మధ్య ఎన్ని భిన్నాభిప్రాయాలు, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి ఆత్మీయంగా కలుసుకోవాలని, ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకోవాలని పిలుపునిచ్చారు.

## కేసీఆర్, రేవంత్ ఒకరినొకరు

# కాపాడుకుంటున్నారు: ఎంపీ అరవింద్



తెలంగాణలో రైతుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా మారిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం ప్రకటించిన తర్వాతే క్రాప్ హాలిడే గురించి నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ధర్మపురి అరవింద్ పలు విమర్శలు చేశారు.

# మరో 30 ఏళ్లు మీకు అధికారం రాదు.. రాహుల్‌పై అమిత్ షా ఫైర్



# మా ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత నాది

నాడు ఎన్టీఆర్ రూ.2లకు కిలో బియ్యం ఇస్తే.. తాము సన్నబియ్యం ఇస్తున్నాం

3.48 కోట్ల మందికి నేడు సన్నబియ్యం ఇస్తున్నాం

కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులే

ముదిరాజులు విశ్వసనీయమైన వారు

పేదలకు అండగా పండగ సాయన్న నిలిచారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,

తమ ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత తనదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నాడు ఎన్టీఆర్ రూ.2లకు కిలో బియ్యం ఇస్తే.. తాము సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. 3.48 కోట్ల మందికి నేడు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈరోజు (శుక్రవారం) హైదరాబాద్‌లో పండగ సాయన్న జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని తెలిపారు. ముదిరాజులు విశ్వసనీయమైన వారని కొనియాడారు. స్వాములు తన భూమిని ఆక్రమించుకొన్నప్పుడు పండుగ సాయన్న ఎదురుతిరిగారని తెలిపారు. జాం హయాంలో దొరలు పేదలభూమి ఆక్రమిస్తుంటే పేదలకు అండగా పండగ సాయన్న నిలిచారని ప్రశంసించారు. రలకు వ్యతిరేకంగా దళాన్ని పండుగ సాయన్న ఏర్పాటు చేశారని చెప్పుకొచ్చారు. సాయన్న ప్రజలకు ధాన్యం పంచడమే కాదని పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం చేశారని కీర్తించారు. సాయన్నను నిజాం పోలీసులు అరెస్టు చేస్తే నాటి వనపర్తి మహారాణి పెద్దఎత్తున నిధులు చెల్లించి సాయన్నను విడిపించారని ప్రస్తావించారు.

## 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలి: వెంకయ్య నాయుడు

హైదరాబాద్,

దేశ ప్రజలందరికీ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అలాయ్ బలాయ్, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆకలి, దప్పులు లేని సమాజాన్ని నిర్మించడంతో పాటు అవినీతికి, అఘాయిత్యాలకు తావులేని దేశంగా భారత్‌ను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. గతంలో భారతీయుల మధ్య ఉన్న విభేదాలను బ్రిటిష్ పాలకులు తమకు అనుకూలంగా మలుచుకుని దేశాన్ని పాలించారని, ఆ క్రమంలో మన సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీశారని గుర్తుచేశారు. అందువల్ల ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మనుషుల మధ్య ప్రేమను పంచుతూ, ఆత్మీయ అనుబంధాలను బలోపేతం చేసే గొప్ప వేదిక అలాయ్ బలాయ్ అని అన్నారు. మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లే ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన మధ్య ఉన్న అనుబంధాలను ఇతరులతో పంచుకోవాలని సూచించారు. దేశానికి, సమాజానికి అన్నింటికంటే ముఖ్యమైనది ఐక్యత అని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. భారతీయులందరూ భిన్నత్వాన్ని గౌరవిస్తూ సమైక్యంగా ఉండాలని, ప్రకృతితో మమేకమై జీవించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. దేశాభివృద్ధితో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, భాషలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ముఖ్యంగా మాతృభాష తెలుగును పరిరక్షించాలని పిలుపునిచ్చారు. మాతృభాష మన కంటి చూపు లాంటిదని, దానిని నిర్లక్ష్యం చేయకుండా భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు మన సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పాలని అన్నారు. పరస్పర కలహాలకు దూరంగా ఉంటూ ప్రేమ, ఆప్యాయత, మానవత్వంతో ముందుకు సాగిన ప్పుడే అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు.

## నేను ట్రావెల్ ఏజెంట్ కాదు.. రాహుల్ వియత్నాం పర్యటనపై శశి థరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు..

న్యూఢిల్లీ:

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వియత్నాం పర్యటన రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసనలు కొనసాగిస్తున్న వేళ రాహుల్ విదేశీ పర్యటనకు వెళ్లారంటూ బీజేపీ విమర్శలు గుప్పించింది. ఇదే అంశంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌ను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆయన ఆసక్తికర సమాధానం ఇచ్చారు.

### రాహుల్ పర్యటనపై బీజేపీ విమర్శలు

ఢిల్లీలో ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. ఆ సమయంలో రాహుల్ విదేశాలకు వెళ్లారంటూ బీజేపీ ఓ వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేసింది. అందులో కాంగ్రెస్ అగ్రనేత విమానంలో ఉన్నట్లు కనిపిస్తున్నారు. ఈ సందర్భంగా రాహుల్ విదేశీ పర్యటనకు వెళ్లడాన్ని బీజేపీ ఎద్దేవా చేసింది. రాజకీయ కార్యక్రమాల కంటే విదేశీ పర్యటనలకే ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించింది. బీజేపీ నేత సంబిత్ పాత్రా తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌కు జార్జ్ సోరోస్‌తో సంబంధాలు ఉన్నాయని, భారతదేశంలో ప్రభుత్వ మార్పునకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకే ఆయన విదేశాలకు వెళ్లారని పాత్రా పేర్కొన్నారు.

### బీజేపీ విమర్శలను తిప్పికొట్టిన కాంగ్రెస్

రాహుల్ గాంధీ విదేశీ పర్యటనపై బీజేపీ విమర్శలు చేయడాన్ని కాంగ్రెస్ నేతలు తప్పుబట్టారు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత బాధ్యతలు, కార్యక్రమాలు ఉంటాయని.. రాహుల్ పర్యటనను రాజకీయ వివాదంగా మార్చడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఒక వ్యక్తి మాత్రమే కాకుండా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా విదేశాల్లోని యేల్ విశ్వవిద్యాలయ విద్యార్థులతో సమావేశాలు, లండన్‌లో విద్యార్థులు, మేధావులతో చర్చలు వంటి కార్యక్రమాల్లో రాహుల్ పాల్గొన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

## తైక్వాండో పోటీల్లో పాల్గొన్న మణిపూర్ సీఎం ఖేమ్‌చంద్!

ఇంటర్నెట్ డెస్క్:

మణిపూర్ ముఖ్యమంత్రి యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్‌కు అరుదైన గౌరవం లభించింది. ఆయన్ను గ్లోబల్ ట్రెడిషనల్ తైక్వాండో ఫెడరేషన్ (+టుఖీ) అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్‌మాస్టర్ 9వ డాన్'తో సత్కరించింది. ఖుమాన్ లంపాక్ ఇండోర్ స్టేడియంలో తొలి మణిపూర్ రాష్ట్ర తైక్వాండో ఛాంపియన్‌షిప్-2026 ప్రారంభోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జీటీటీఎఫ్ అధ్యక్షుడు గ్రాండ్‌మాస్టర్ జున్ లీ ముఖ్యమంత్రికి గ్రాండ్ మాస్టర్ గౌరవాన్ని అందజేశారు. తైక్వాండో క్రీడలో ఆయన చేసిన దీర్ఘకాలిక సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఖేమ్‌చంద్ తన మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలను, రిఫ్లెక్సెస్ ప్రదర్శించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తైక్వాండో



పుట్టినిల్లయిన దక్షిణ కొరియా నుంచి జీటీటీఎఫ్ అధ్యక్షుడు జున్ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడం సంతోషమన్నారు. అలానే వారి రాక మణిపూర్ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిపెడుతుందని అన్నారు. సీఎం ఖేమ్‌చంద్‌ను జున్ లీ ప్రశంసిస్తూ.. ఆయన 1980ల ప్రారంభంలో భారత్‌లోనే అత్యుత్తమ తైక్వాండో అభ్యాసకులలో ఒకరని జున్ లీ గుర్తుచేశారు. ఆయన అనేక సార్లు నేషనల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలుచుకోవడంతో పాటు, భారత్‌లో తైక్వాండోకు ప్రాచుర్యం కల్పించడంలో కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయన రాజకీయ నాయకుడిగా ఉన్నప్పటికీ, అంతకుముందే గొప్ప తైక్వాండో ఛాంపియన్‌గా నిలిచారని ప్రశంసించారు. రాష్ట్ర హోమ్, యువజన వ్యవహారాలు మరియు క్రీడా శాఖ మంత్రి గోవిందాస్ కొంథౌజమ్ మాట్లాడుతూ.. మణిపూర్‌లో అనేక మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని , ఈ ఛాంపియన్‌షిప్ రాష్ట్రంలో బలమైన తైక్వాండో పోటీలకు పునాది వేస్తుందని చెప్పారు.

## కులమతాలకు అతీతంగా కలిపే వేదిక.. అలాయ్ బలాయ్: బండారు దత్తాత్రేయ



హైదరాబాద్,

కులమతాలు, రాజకీయాలు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చే కార్యక్రమమే అలాయ్ బలాయ్ అని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తుల మధ్య ఎన్ని భిన్నాభిప్రాయాలు, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి ఆత్మీయంగా కలుసుకోవాలని, ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకోవాలని పిలుపునిచ్చారు. స్నేహభావం, ఐక్యతను పెంపొందించడమే అలాయ్ బలాయ్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఈ పండుగ స్ఫూర్తితో సమాజంలో సోదరభావం, సామరస్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు. వ్యక్తిగత అభిప్రాయాలు, రాజకీయ విభేదాలు ఏవైనా.. పండుగల వేళ అందరూ కలిసి ఆనందాన్ని పంచుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందిస్తుందని వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ అభివృద్ధి చెందాలని బండారు దత్తాత్రేయ ఆకాంక్షించారు. రెండు రాష్ట్రాల ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని.. ప్రాంతీయ భేదాలకు తావులేకుండా ఐకమత్యంతో ప్రగతి సాధించాలని అన్నారు. ఈసారి 'నషా ముక్త్ భారత్.. వికసిత్ భారత్' నినాదంతో అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణంతో పాటు అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పండుగలు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా సమాజానికి మంచి సందేశాన్ని అందించే వేదికలుగా నిలవాలని ఆయన అభిప్రాయపడ్డారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ, పరస్పర ప్రేమాభిమానాలను పంచుకుంటూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ తరపున ఆమంచి వ్యక్తిగత పోరాటం

చీరాల,

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సమరం ఆసక్తికరంగా మారుతోంది. ప్రధానంగా అధికార టీడీపీ-కూటమికి, పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి మధ్య హోరాహోరీ పోరుకు రంగం సిద్ధమైంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆమంచి కృష్ణమోహన్ క్షేత్రస్థాయిలో వేస్తున్న వ్యూహాత్మక అడుగులు చీరాల పురపోరును ఒక్కసారిగా వేడెక్కించాయి. ఇతర పార్టీల నుంచి కీలక నేతలను చేర్చుకుంటూ కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో తన పట్టును బలపరుచుకుంటోంది. ఈ క్రమంలోనే చీరాల రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. చీరాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొత్త మాసు సురేష్ తన అనుచరులతో కలిసి ఆమంచి కృష్ణమోహన్ సమక్షంలో అధికారికంగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పొత్తులు, స్థానిక రాజకీయంలో అసంతృప్తి చెంది ఆయన కాంగ్రెస్ వైపు అడుగులు వేసినట్లు తెలుస్తోంది. బొంబే సురేష్ చేరికతో పట్టణ పరిధిలో వ్యాపార, సామాజిక సమీకరణాల్లో కాంగ్రెస్ బలం మరింత పెరిగిందని, స్థానిక పోరులో ఇది కాంగ్రెస్‌కు అదనపు బలాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. చీరాల మున్సిపాలిటీలోని మొత్తం 44 వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను బరిలోకి దింపుతున్నట్లు ఆమంచి కృష్ణమోహన్ స్పష్టం చేశారు. ప్రతి వార్డులోనూ బలమైన అభ్యర్థులను నిలబెట్టి, టీడీపీ కూటమికి గట్టి పోటీ ఇచ్చేందుకు ఆయన పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారు. స్వయంగా రంగంలోకి దిగి వార్డుల వారీగా ఆశావహుల ఎంపిక, ప్రచార వ్యూహాలను ఆమంచి పర్యవేక్షిస్తున్నారు. దీంతో చీరాల పురపాలక పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు పూర్తిస్థాయిలో సమాయత్తమవుతున్నాయి. అధికార బలంతో పాటు స్థానిక శాసనసభ్యుల మద్దతుతో మున్సిపాలిటీపై పట్టు సాధించాలని టీడీపీ ప్రణాళికలు రచిస్తోంది. ఆమంచి కృష్ణమోహన్ సారథ్యంలోని కాంగ్రెస్ గట్టి సవాలు విసురుతుండటం కొరకరాని కొయ్యగా మారింది.

## కేసీఆర్, రేవంత్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారు: ఎంపీ అరవింద్

నిజామాబాద్:

తెలంగాణలో రైతుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా మారిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం ప్రకటించిన తర్వాతే క్రాప్ హాలిడే గురించి నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ధర్మపురి అరవింద్ పలు విమర్శలు చేశారు. సాగునీటి ప్రాజెక్టుల డిజైన్ల మార్పుల వెనుక భారీ అవినీతి ఉందని ఆయన ఆరోపించారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒకరినొకరు కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు భవిష్యత్తులో కలవడం ఖాయమని అరవింద్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ రాజకీయ భవిష్యత్తుపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ గడ్డం పెంచుకున్నంత మాత్రాన ముఖ్యమంత్రి కాలేరని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి వ్యవహారంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా 2029 ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను రాజకీయంగా గల్లంతు చేస్తామని ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ సునామీ సృష్టిస్తుందని అన్నారు. ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. ముఖ్యంగా పసుపు రైతులకు క్వింటాల్‌కు రూ.50 వేల ధర లభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందుకు సంబంధించిన కార్యాచరణ అమలు చేస్తామని తెలిపారు. అవసరమైతే ఈ హామీపై బాండ్ పేపర్ రాసి ఇస్తానని అన్నారు. మరోవైపు, తెలంగాణలో రైల్వే బ్రిడ్జిల నిర్మాణాలు నిలిచిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని అరవింద్ ఆరోపించారు. నిజామాబాద్‌లోని మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణం విషయంలో త్వరలో ఆందోళన చేపడతామని ప్రకటించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. రైతుల సమస్యలు, సాగునీటి ప్రాజెక్టులు, పసుపు ధరలు, మాధవనగర్ ఆర్వోబీ అంశాలపై ఎంపీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

## మరో 30 ఏళ్లు మీకు అధికారం రాదు.. రాహుల్‌పై అమిత్ షా ఫైర్

నిరసనల వేళ విదేశీ పర్యటనకు వెళ్లిన రాహుల్‌పై అమిత్ షా తీవ్ర విమర్శలు

మరో 30 ఏళ్ల పాటు కాంగ్రెస్‌కు అధికారం దక్కదని జోస్యం

రాహుల్ విదేశీ పర్యటనలపై బీజేపీ నేతల వరుస ఆరోపణలు

జార్జ్ సోరోస్ నుంచి క్లాసులు తీసుకునేందుకే రాహుల్ విదేశాలకు వెళ్లారన్న సంబిత్ పాత్రా

నిరసనలు కాదు.. గెలిచిన చోట ప్రణాళికలు చూపాలని విపక్షాలకు షా హితవు

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరో మూడు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై ఇండియా కూటమి దేశవ్యాప్త నిరసనలు చేపట్టిన తరుణంలో రాహుల్ విదేశాల్లో ఉండటాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంది. ఢిల్లీలో యమునా నది ప్రక్షాళనకు సంబంధించిన రూ.8,941 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం అమిత్ షా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను మాట్లాడేది మీకు వినబడదని నాకు తెలుసు, మీరు ఎక్కడో విదేశాల్లో కూర్చున్నారు. ఎందుకు వెళ్లారో కూడా చెప్పరు, అది మీ వ్యక్తిగత విషయం.. కానీ ఢిల్లీకి తిరిగి వచ్చాక నా మాట వినండి, మరో 30 ఏళ్ల పాటు మీ వంతు రాదు" అని అమిత్ షా చురకలంటించారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వియత్నాంలో ఉన్నట్లు సమాచారం. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, దీనిలో జ్ఞానేశ్ కుమార్ పాత్ర ఉందని ఆరోపిస్తూ ఇండియా కూటమి పార్టీలు ఆందోళనలు చేస్తున్న సమయంలో రాహుల్ విదేశీ పర్యటనకు వెళ్లడంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలో నిరసనల్లో అబద్ధాలు చెప్పి అలసిపోయి, రాహుల్ విహారయాత్రకు వెళ్లారని బీజేపీ ఎద్దేవా చేసింది. ఆయన వియత్నాం విమానంలో ఉన్నట్లుగా చెబుతున్న ఒక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేస్తూ.. "రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వెనుక ఉన్న అజెండా ఏమిటి?" అని ప్రశ్నించింది. ఇదే అంశంపై బీజేపీ నేత సంబిత్ పాత్రా మాట్లాడుతూ.. పాలన మార్పునకు కుట్ర పన్నుతున్నారని, జార్జ్ సోరోస్ నుంచి క్లాసులు తీసుకోవడానికే రాహుల్ విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కాంగ్రెస్ నేత విరామం కోసం విదేశాలకు వెళుతున్నారా? లేక తన అరాచక సహాయకారులను కలవడానికి వెళుతున్నారా? అని మరో బీజేపీ నేత ప్రదీప్ భండారీ ప్రశ్నించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యం.. యువజన కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా పనిచేయాలి: ఎమ్మెల్యే జీఎంఆర్




దేవరకద్ర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి.. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించాలి

హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డి గారి విజయమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జీఎంఆర్ పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో దేవరకద్ర నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, నియోజకవర్గ స్థాయి నాయకులకు ఎన్నికల కార్యాచరణపై ఆయన దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధత, పట్టభద్రుల ఓటరు నమోదు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల బాధ్యతలపై చర్చించారు.

ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయించాలి

ఓటరు నమోదు గడువు నవంబర్ 6తో ముగియనున్న నేపథ్యంలో దేవరకద్ర నియోజకవర్గంలోని ప్రతి మండలంలో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే జీఎంఆర్ సూచించారు.అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలు, మండలాలు, పట్టణాల స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యత ఓటు విధానం అమలులో ఉన్నందున, ఓటర్లకు ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని +వీ= పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డి గారి అభ్యర్థిత్వం, పార్టీ విధానాలు, యువతకు కాంగ్రెస్ కల్పిస్తున్న అవకాశాలను పట్టభద్రులకు వివరించాలని సూచించారు.యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని, ఓటరు నమోదు నుంచి పోలింగ్ వరకు నిరంతరం ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు పరస్పర సమన్వయంతో కార్యాచరణ రూపొందించుకొని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా కృషి చేయాలని తెలిపారు.

యువతకు కాంగ్రెస్‌లో సముచిత ప్రాధాన్యం

దేవరకద్ర నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ శ్రేణులన్నీ ఏకతాటిపైకి వచ్చి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే జీఎంఆర్ స్పష్టం చేశారు.

టీం జీఎంఆర్

## మరబోయిన అనిల్ కుమార్ కి జన్మదిన లి వేడుకల్లో స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ మరియు బేరి రామచందర్ యాదవ్ బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపినారు

శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా గచ్చిబౌలి గుల్ మోహన్ పార్క్ నేతాజీ నగర్ వాసులు భేరి రాంచందర్ యాదవ్,వారి బృదం పోములేటి యాదవ్,శ్రీనివాస్ యాదవ్,కుమార్ యాదవ్,నాయుడు,



సిరిపురం హరికృష్ణ చారి,తో కలిసి అనిల్ కుమార్ యాదవ్ తన నివాసంలో ప్రత్యేకంగా కలిశారు. అనంతరం ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్ లో మంచి ఆయురారోగ్యం తో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని భేరి రాంచందర్ యాదవ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు బంధువులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు



# నాచారం దుర్గామాత నిమజ్జన మహోత్సవం కనుల పండువగా







ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు శ్రీ సంతోష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత నిమజ్జన మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా, కనుల పండువగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్.ఆర్. మోహన్ గారు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు భక్తుల కోలాహలం ఆధ్యాత్మిక వాతావరణం అమ్మవారి నిమజ్జన వేడుకలతో నాచారం ప్రాంతమంతా పండుగ శోభను సంతరించుకుంది

జై దుర్గామాత జై కాంగ్రెస్

హెచ్.ఆర్. మోహన్

అధికార ప్రతినిధి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, దళిత విభాగం




జల్ జమీన్ జంగల్ నినాదంతో ఆదివాసుల ఆత్మగౌరవం కోసం హక్కుల కోసం నిజాం నవాబులపై పోరాడిన మడమతిప్పని

కొమరం భీమ్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు జోహార్ కొమరం భీ

అనుమాండ్ల తిరుపతి రెడ్డి తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్




# కొమరం భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన కొమరం భీమ్ త్యాగం, ధైర్యం, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

గిరిజనుల హక్కుల పరిరక్షణ, వారి అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గం మనందరికీ స్ఫూర్తిదాయకం ఆ మహనీయుని ఆశయాల సాధనకు మనమంతా కృషి చేద్దాం

మీ

షేక్ పర్వేజ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# కడలి తరగలను ఆపగలరా!




'ఢిల్లీ హైకోర్టు ప్రధానద్వారం వద్ద మేము ధర్నా చేస్తాం. అక్కడ పాదచారుల సౌకర్యం కోసం అవసరమైన ఫుట్‌పాత్ లు నిర్మించకపోతే ధర్నా తప్పదు. మాతోపాటు ప్రభుత్వ అధికారిని కూడా ఇంటికి వెళ్లనివ్వకుండా ధర్నాలో కూర్చోబెడతాం' ఈ మాటలన్నది పాలనతో విసుగు చెందిన ఏ సామాన్య పౌరులో కాదు. సాక్షాత్తూ సుప్రీం కోర్టుకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం పాదచారులు సురక్షితంగా నడవడానికి అవసరమైన ఫుట్‌పాత్‌లు ప్రజల ప్రాథమిక హక్కు అని ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ కేవీ వినోద్ చంద్రన్ వ్యాఖ్యానించారు. హాస్యానికి అంటున్నట్టు కనిపించినా ఈ న్యాయమూర్తుల ప్రకటనలో ఒక హెచ్చరిక ధ్వనించింది. ఇద్దరు సుప్రీం కోర్టు న్యాయమూర్తుల నోటివెంట ధర్నా అనే మాట ఎందుకు వచ్చింది? ఏదైనా సమస్య పరిష్కారం నోచుకోకుండా ఉన్నప్పుడు ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించడానికి సాధారణంగా సామాన్య ప్రజలు చేసే పని.. ధర్నాలు, నిరసన ప్రదర్శనలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించడం. ఇవి ప్రజాస్వామ్యంలో ప్రజల శాంతియుత పోరాటానికి ఉద్దేశించిన ఆయుధాలు. అయితే శాంతియుతంగా నిరసన చేస్తున్న క్రమంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి జైహింద్ అని నినదించడానికి సిద్ధపడిన యువకులను శాంతిని భంగం చేస్తున్నారని పోలీసులు అరెస్టు చేసి కేసులు పెట్టడం భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక విచిత్రమైన ఘట్టం. బ్రిటన్, కెనడా తదితర దేశాల్లో కాక్రోచ్ జనతా పార్టీ పోరాటానికి మద్దతుగా భారత సంతతికి చెందిన యువతీ యువకులు త్రివర్ణ పతాకాన్ని వీధుల్లో స్వేచ్ఛగా ఎగరేస్తుంటే, తాము తప్ప ఎవరూ దేశభక్తులు కారని చెప్పుకునే పార్టీ అధికారంలో ఉన్న భారతదేశంలో జాతీయ పతాకాన్ని ఎగరేస్తే అరెస్టులా! న్యాయమూర్తులే రోడ్డెక్కి నిరసనలు తెలపడానికి సిద్ధపడుతుంటే ఇక సామాన్యుల గురించి వేరే చెప్పాలా! ూశ్రీంశీ =ఘ్శుస - పునర్విభజనతో ఆర్థిక భారం ూసజవతీఅంవఎవత్ ఈ దేశంలోని యువత పలు సమస్యల మీద ఆందోళన ద్వారా ప్రభుత్వం కళ్లు తెరిపించే ప్రయత్నాల్లో భాగంగా శాంతియుత పద్ధతుల్లోనే రకరకాల ప్రక్రియల్లో నిరసన కార్యక్రమాలు చేస్తున్నది. ప్రతి చోటా.. అది దేశ రాజధాని ఢిల్లీ కావచ్చు, ఇతర రాష్ట్రాల్లోని రాజధానులు, నగరాలు, పట్టణాల్లో కావచ్చు. ప్రభుత్వాలు ఇలాంటి నిరసనలు తెలపడానికి ఒక ప్రదేశాన్ని కేటాయించడం ఆనవాయితీ అయిపోయింది. మీకేదైనా సమస్య ఉంటే ఫలానాచోట మాత్రం కూర్చొని నిరసన తెల్పడమో, ప్రభుత్వాన్ని నిలదీయడమో చేయాలని నిర్దేశించడమే హాస్యాస్పదంగా ఉంటుంది. పథకాలుచూడండి మరిన్ని కనుగొనండి కోర్టు సమాచారం పొందండి పథకాలు చూడండి ఏథిక్స్ కోర్సులు ూశ్రీంశీ =ఘ్శుస - వ్యర్థాలతో అనర్థాలు గత 50, 60 ఏళ్ళ హైదరాబాద్ నగర చరిత్ర తెలిసినవాళ్ళ ఎవరికైనా గుర్తుండే ఉంటుంది.. ముఖ్యంగా ఆనాటి రాజకీయ నాయకులకు, పాత్రికేయులకు, సెక్రటేరియట్ గేట్ ఎదురుగానే ప్రస్తుతం లుంబినీ పార్కు ఉన్న ప్రదేశంలో సంవత్సరానికి మూడువందల అరవై ఐదు రోజులూ నిరసన శిబిరాలు ఉండేవి. ఉద్యోగవర్గాలు, కార్మికులు, వామపక్షాలు ఇతర అనేకమంది తమతమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్లకార్డులు చేతబట్టుకుని, బ్యానర్లు ఏర్పాటు చేసి నిరసన దీక్షలు పూనడం సర్వసాధారణంగా కనిపించేది. ఆ తర్వాత కాలంలో అభివృద్ధికి చిహ్నంగా మనం గొప్పలు చెప్పుకునే రోడ్ల విస్తరణ జరిగి సచివాలయం చుట్టూ సుందరీకరణ పేరిట ఈ శిబిరాలన్నిటినీ ఎత్తేసి సచివాలయానికి కనిపించనంత దూరంలో ఎక్కడో ఇందిరాపార్కు వద్ద ధర్నాచౌక్ అని ఒకటి ఏర్పాటు చేశారు. సచివాలయం ఎదురుగా ఈ నిరసనలు జరుగుతున్న కాలంలో సచివాలయంలోకి వెళ్తూ, బయటకు వస్తూ మంత్రులు, అధికారులు.. అలాగే చాలా కొన్ని సందర్భాల్లో ముఖ్యమంత్రులు కూడా ఈ శిబిరాల వద్ద తమ వాహనాలను నిలిపి దిగి వెళ్లి నిరసనకారులను పలకరించి వారితో మాట్లాడి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించిన సందర్భాలు అనేకం పత్రికలవారికి బాగా గుర్తుంటాయి. అప్పట్లో ఈ నిరసన కార్యక్రమాలను కవర్ చేయడానికి వెళ్ళిన విలేకరులను ఎవరిని అడిగినా చెప్తారు ఈ విషయం. పథకాలుచూడండి మరిన్ని కనుగొనండి తత్వశాస్త్రం చదవండి న్యాయసలహా పొందండి రికార్డులు వెతకండి ూశ్రీంశీ =ఘ్శుస - పంజాబ్‌లో డ్రగ్ మాఫియా పంజా ూసజవతీఅంవఎవత్ అటువంటిది తర్వాత కాలంలో ఒకసారి ఎన్నికై అధికారంలోకి వచ్చాక ఐదేళ్లపాటు అసలు ఈ నిరసనలు అనేవి వినిపించకూడదు, కనిపించకూడదు అనే ధోరణి రాజకీయ వ్యవస్థలో ప్రబలిపోయిన తర్వాత ఈ నిరసన శిబిరాలు సచివాలయాల ముందునుండి లేదా ఢిల్లీ పార్లమెంటు భవనం సమీపంనుండి కొంత దూరానికి తరలివెళ్లాయి. హైదరాబాద్ లో ఇందిరా పార్క్, బెంగళూరులో ఫ్రీడమ్ పార్క్, ఢిల్లీలో జంతర్ మంతర్ ఇలా అధికార ప్రాంగణాలకు, పాలకులకు కనిపించనంత దూరంగా విసిరిపడేసారు. దాదాపు 13 ఏళ్ళపాటు సుదీర్ఘ పోరాటం జరిపి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి రాగానే ఇందిరా పార్క్ దగ్గర ఉన్న ధర్నాచౌక్‌ను ఎత్తేసి శంషాబాద్ అవతల ఎక్కడికో తరలించిన విషయం అందరికీ తెలిసిందే. ప్రజాస్వామ్యవాదులు చేసిన సుదీర్ఘ పోరాటం తరువాత, న్యాయస్థానాల జోక్యం తరువాతగానీ మళ్ళీ ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ పునరుద్ధరణ జరగలేదు. పోరాటాలు, ప్రతిఘటనల పునాదుల్లో నుండి పుట్టిన నాయకులు కూడా ఒకసారి అధికారం రుచి చూశాక నిరసన అన్న పదం కూడా వినడానికి ఇష్టపడరు అనడానికి ఇదొక మంచి ఉదాహరణ. మ్యాప్‌లుచూడండి పరిస్థితి తెలియదుగాని కొన్ని సంవత్సరాల క్రితం వరకు అమెరికాలో ఆ దేశాధ్యక్షుడి అధికారిక నివాసం వైట్ హౌస్ ప్రధానద్వారం ఎదురుగానే రోడ్డుకు అవతల, పలువర్గాలు తమ నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ ఉండేవి.

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

## చైనా జిడిపి పెరగొచ్చు

## ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది.ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

## అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే

## 50 శాతం సుంకాలు చాలా భారమే

## నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.




కొమరం భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన కొమరం భీమ్ త్యాగం, ధైర్యం, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

గిరిజనుల హక్కుల పరిరక్షణ, వారి అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గం మనందరికీ స్ఫూర్తిదాయకం ఆ మహనీయుని ఆశయాల సాధనకు మనమంతా కృషి చేద్దాం

నేనావత్ బాలు నాయక్
శాసనసభ్యులు –దేవరకొండ

# అమెరికాలో ఘనంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం..



అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం అపెక్స్‌లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్, విమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ ఔజుూా వ్యవస్థాపకురాలు శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గారిని ఆహ్వానిస్తూ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

ఈ కార్యక్రమం ద్వారా ఝాన్సీ రెడ్డి గారితో ప్రవాస భారతీయులు ఆత్మీయంగా సమావేశమై పరస్పరం అభిప్రాయాలను పంచుకునే అవకాశం కల్పించారు. కార్యక్రమానికి కరుణాకర్ వంగూరు ఆతిథ్యం అందిస్తున్నారు.

తెలుగు మహిళల సాధికారత కోసం





ఔజుూా ద్వారా కృషి చేస్తున్న ఝాన్సీ రెడ్డి గారు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆమె చేస్తున్న కృషి నేపథ్యంలో ఈ ఆత్మీయ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది







బీసీలలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజుల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించి ఈ రోజు అక్టోబర్ 22 వ తేదీన రవీంద్ర భారతిలో ప్రభుత్వ పరంగా 174 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహింపజేస్తు, ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ప్రజాప్రభుత్వ రథసారథి ఎనుముల రేవంత్ రెడ్డి అన్న గారికి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ గారికి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపి, కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, ముదిరాజ్ కుల బంధువులకు స్వాగతం తెలియజేస్తూ ఈనాడు రాష్ట్ర దినపత్రికలో ప్రకటన

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి శుభాకాంక్షలు
మీ
నీలం మధు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

# నిజం రజాకార్లకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ : నీలం మధు ముదిరాజ్..







దౌల్తాబాద్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి, పాల్గొన్న నీలం..
ఘనస్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించిన నిర్వాహకులు..

నిజం రజాకార్లకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద, అణగారిన వర్గాల ప్రజల కడుపు నింపిన బహుజన వీరుడు పండుగ సాయన్న అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు,

గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర్ మండలం దౌల్తాబాద్ చౌరస్తా నుండి ూూ= గార్డెన్స్ వరకు జరిగిన ర్యాలీ లో ఆయన పాల్గొని తర్వాత అక్కడే జరిగిన పండుగ సాయన్న 174 వ జయంతి వేడుకలో పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీలలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజుల ఆరాధ్య దైవం పండుగ సాయన్న జయంతి ని అధికారికంగా ప్రకటించిన విషయాని గుర్తుచేశారు, రానున్న కాలంలో ముదిరాజులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు, పార్టీలు వేరైనా అందరూ ఐక్యం కావలసిన అవసరం ఉంది అన్నారు, అలాంటి మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్, కొల్లాపూర్ శ్రీనివాస్, మహేష్, మండల సంఘం అధ్యక్షులు తలారి రాజేందర్, ఉప అధ్యక్షులు అంబటి అర్జున్, సర్పంచులు రమేష్, సుజాత సత్యం, కృష్ణ, రాజు, శ్రీనివాస్, ప్రవీణ్, గోపాల్, ఉప సర్పంచ్ ప్రసాద్, కృష్ణ, మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కరే కృష్ణ,జిల్లా మాజీ ఫిషరిష్ చైర్మన్ గుణాల నర్సింలు, నాయకులు ఆంజనేయులు, పోచయ్య,మదారం రవి, యాదగిరి, సతీష్, ముదిరాజులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# వరంగల్ తూర్పు నియోజకవర్గం ముఖ్య నాయకులకి,కార్యకర్తలకు నమస్కారం

బిరేపు అనగా 23-10-2026 రోజున ఉదయం 11 గంటలకు మన ప్రియతమ నాయకులు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి మాజీ ఎమ్మెల్సీ వర్యులు గౌరవ నీయులు శ్రీ కొండా మురళీధర్ రావు గారి జన్మదినం సందర్భంగా వరంగల్ చౌరస్తాలో జన్మదిన వేడుకలు



జరుపబడును అలాగే అన్నదాన కార్యక్రమం, మరియు పేదలకి దుస్తుల పంపిణీ, చేయడం జరుగుతుంది

కావున వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మహిళా నాయకురాల్లు, మైనారిటీ నాయకులు, యువజన నాయకులు, కాంటెస్టింగ్ కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, సోషల్ మీడియా మిత్రులు, కొండా అభిమానులు అన్ని వర్గాల మరియు విభాగాల నాయకులు,కార్యకర్తలు హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాము.

ఇట్లు
మంత్రి కమలాకర్ నేత
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ణజజ కార్యదర్శి
ూజజ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్
23వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ లీడర్
జై కొండా
జై కాంగ్రెస్
కొండా మా అండ
కొండా దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి

# వరంగల్ తూర్పు నియోజకవర్గం ముఖ్య నాయకులకి,కార్యకర్తలకు నమస్కారం

బిరేపు అనగా 23-10-2026 రోజున ఉదయం 11 గంటలకు మన ప్రియతమ నాయకులు



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి మాజీ ఎమ్మెల్సీ వర్యులు గౌరవ నీయులు శ్రీ కొండా మురళీధర్ రావు గారి జన్మదినం సందర్భంగా వరంగల్ చౌరస్తాలో జన్మదిన వేడుకలు జరుపబడును అలాగే అన్నదాన కార్యక్రమం, మరియు పేదలకి దుస్తుల పంపిణీ, చేయడం జరుగుతుందికావున వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మహిళా నాయకురాల్లు, మైనారిటీ నాయకులు, యువజన నాయకులు, కాంటెస్టింగ్ కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, సోషల్ మీడియా మిత్రులు, కొండా అభిమానులు అన్ని వర్గాల మరియు విభాగాల నాయకులు,కార్యకర్తలు హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాము

ఇట్లు
దొంతుల రాజేష్ నేత
ూజజ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్




కొమరం భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన కొమరం భీమ్ త్యాగం, ధైర్యం, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

గిరిజనుల హక్కుల పరిరక్షణ, వారి అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గం మనందరికీ స్ఫూర్తిదాయకం ఆ మహనీయుని ఆశయాల సాధనకు మనమంతా కృషి చేద్దాం

మీ
కొండా సురేఖ మాజీ మంత్రివర్యులు

# మాజీ ఎంపీటీసీ కైలాసం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే బాలు నాయక్

## కైలాసం పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే





కొండమల్లేపల్లి: మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ కైలాసం గారి మృతి పట్ల దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కైలాసం గారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మాట్లాడుతూ, కైలాసం గారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ప్రజాప్రతినిధిగా ఆయన చేసిన సేవలు, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఒక మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన మరణం పార్టీ శ్రేణులకు తీరని లోటుగా మిగిలిపోతుందని అన్నారు. ఈ కష్టకాలంలో కైలాసం గారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి అన్ని విధాలా మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. భగవంతుడు వారి కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని, కైలాసం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరి వేమన్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, తేరా సత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







రంగారెడ్డి జిల్లా

మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా శంషాబాద్ లో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీడపరిశ్రమల శాఖ మంత్రివర్యులు మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిగురింత పారిజాత నర్సింహరెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి గారు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గారు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జిల్లా అధ్యక్షులు మహిళా అధ్యక్షురాండ్లు నియోజకవర్గ ఇంచార్జుయువజన నాయకులు ముఖ్యనాయకులతో కలిసి పాల్గొని అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలపునిచ్చారు.

# మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్‌లో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ ఎంపీ శ్రీ మధుయాష్కి గౌడ్ గారు, ఎంపీ శ్రీ మల్లు రవి గారు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ శ్రీ బల్మూరి వెంకట్ గారు, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు, రామ్మోహన్ రెడ్డి గారు, మనోహర్ రెడ్డి గారు, కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు, ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గారు, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి గారు,





మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ గారు, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్ గారు, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలాచారి గారితో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, కార్పొరేషన్ చైర్మన్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి విస్తృతంగా ఓటరు నమోదు చేపట్టాలని, ప్రతి పట్టభద్రుడిని చేరుకుని పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గారి గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని చర్చించారుకాంగ్రెస్ విజయమే లక్ష్యం పట్టభద్రుల ఓటరు నమోదే మన బాధ్యత సామ రామ్మోహన్ రెడ్డి గారి గెలుపే మన సంకల్పం
అయినాల వినయ్ పటేల్‌లి
చీూఖ× రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఢిల్లీ రమేష్



హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి గౌరవ శ్రీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని ఢిల్లీ రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారితో ఢిల్లీ రమేష్ చర్చించారు.






తెలంగాణ విముక్తి కోసం నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి పోరాడిన విప్లవ వీరుడుజల జంగల్ జమీన్ కోసం
పోరాడిన మహా యోధుడు మహా వీరుడు కోమరం భీమ్ గారి జయంతిసందర్భంగా
ఘన నివాళులు
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు ఆదేశాలు జారీచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...బీర్ల ఐలయ్య గారి విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు..దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుపై బీసీ సంక్షేమ శాఖకు ఆదేశాలు జారీ..తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్యకు సముచిత గౌరవం కల్పించే దిశగా చర్యలు..ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు ముందడుగు.






జల్ జంగల్ జమీన్ నినాదంతో గిరిజన హక్కుల కోసం పోరాడిన తెలంగాణ వీరుడు కొమురం భీం జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు –
వేముల వీరేశం, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే







నకిరేకల్

నకిరేకల్ పట్టణ సమీపంలోని కడపర్తి రోడ్డులో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పరిశీలించారుఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యేగారు , సంబంధిత ఇంజనీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యేగారు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాల అందుబాటులోకి వస్తే నియోజకవర్గంలోని విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నేడు కొమరం భీమ్ జయంతి

ఆదివాసుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అడవి బిడ్డల హక్కుల కోసం పరితపించిన పోరాట యోధుడు అమరుడైన గిరిజన ఆరాధ్యదైవం
కొమరం భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఇవే మా ఘన నివాళులు
మీ
కట్టెబోయిన అనిల్ కుమార్
ఏకే ఫౌండేషన్ చైర్మన్
ఓహైకోర్టు న్యాయవాది
నాగార్జునసాగర్ నియోజకవర్గం




అన్వేషనేత్రం



జై భీమ్ మిత్రులారా ఈరోజు22/10/26 స్వేరో డే సందర్భంగా అక్షరం ఆరోగ్యం ఆర్థికం ఆత్మగౌరం అనే అంశాల కోణంలో నల్లగొండ జిల్లా స్వేరో నెట్వర్క్ ఇంచార్జ్ బొజ్జ పాండు ఆధ్వర్యంలో నల్గొండ హెడ్ కోటర్. తన సొంత కార్పొరేటర్14 డివిజన్లో స్వేరో స్టూడెంట్ మధ్య స్వేరో జెండా ఎగరవేయడం చాలా శుభసూచకంగా విద్యార్థినీ విద్యార్థులు చాలా ఆనందంగా పాల్గొని జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా వాడు యూత్ అసోసియేషన్ బొజ్జ విక్కీ కత్తుల బేబీ బొజ్జ పింకీ అచ్చు కీర్తి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు జై భీమ్ జై స్వేరో జై ఆర్.ఎస్.పి

## దామెరలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం



?(దామెర - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 22, 2026)

?వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో దామెర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. గురువారం నేరుగా పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దామెర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ (రాము) హాజరై మాట్లాడారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు విధిగా ఫారం-18 ద్వారా తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చొరవ తీసుకుని ప్రతి గ్రాడ్యుయేట్ వద్దకు వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ?ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బత్తిని రాజు, ప్రధాన కార్యదర్శి వేల్పుల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ పోలెం కృపాకర్ రెడ్డి, దామరుప్పుల శంకర్, స్థానిక సర్పంచ్ గరిగే కల్పన-కృష్ణమూర్తి పాల్గొని ఓటర్ల నమోదును పర్యవేక్షించారు. అలాగే ఓటరు నమోదు ఇన్చార్జి జన్ను సాంబయ్య, సోనబోయిన కిరణ్, బిఆర్ఎస్ యూత్ గ్రామాధ్యక్షుడు మెరుగు సంతోష్, మిర్యాల రజిత-రవి, నాయకులు సోనబోయిన రాజు, పిట్టల అరవింద్, వంగ నాగరాజు, మెరుగు సంపత్, అల్లం రవి కుమార్, దామెర ఆనందం, దామెర కుమార్, అలేటి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఘటనపై సమగ్ర విచారణకు బీజేపీ డిమాండ్.. ఎన్ఎస్‌యూఐ నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 22, 2026)

?కొత్తగూడెం ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ గురువారం పరకాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దసరా పండుగ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ ప్రతిరూపాలను రావణాసురుడి ప్రతిమపై ఏర్పాటు చేసి ప్రదర్శించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ?రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న నాయకులను అవమానించేలా ప్రవర్తించిన ఎన్ఎస్‌యూఐ నాయకులపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా కోశాధికారి ఎర్రం రామన్న, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, జిల్లా నాయకులు బాసాని సోమరాజు, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కక్కు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ నియోజకవర్గం

ఈరోజు నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలోని గుడిపాటి ఫంక్షన్ లో రిటైర్డ్ టీచర్ బ్రహ్మదేవర లిముకుందం గారి దేశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన
దైద రవీందర్ గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి
బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి
కొండ జానయ్య గౌడ్ కొండ శీను గౌడ్ బ్రహ్మదేవర రమేష్ బ్రహ్మదేవర లక్ష్మయ్య మంచుకొండ సోమయ్య వీరవెల్లి రఘురవిగౌడ్ శ్రీనివాస్ కొత్తూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా పనిచేయాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

?(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 22, 2026)



?రాబోయే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారిక అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో గురువారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కట్టుబడి పనిచేయాలని సూచించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ అధ్యక్షుడు తమ పరిధిలోని పట్టభద్రులను గుర్తించి, ఫారమ్-18 ద్వారా ఓటరుగా నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు, విద్యావంతుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ?డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలోని ప్రతి డివిజన్, మండల స్థాయిలో సమన్వయంతో ఎన్నికల సన్నాహాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని చెప్పారు. ?ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ తొగరు జగన్ మోహన్ రెడ్డి, కో-కన్వీనర్ బోడ దినేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అజీజ్ ఖాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భట్టి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్లు పుప్పాల ప్రభాకర్, తోట వెంకటేశ్వర్లు, విజయశ్రీ రజాలీ, తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, వేముల శ్రీనివాస్, నెక్కొండ కిషన్, డీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ కమిటీ చైర్మన్ మార్క విజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడిన ప్రజావీరుడు పండుగ సాయన్న

### దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం..

### భావితరాలకు స్ఫూర్తి: మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ, అక్టోబరు 22 ( అన్వేషనేత్రం) : పేదలు, అణగారిన వర్గాల పక్షాన నిలిచి, భూస్వాములు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పండుగ సాయన్న అని నల్గొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదల పట్ల ఆదరణ చూపుతూ, అన్యాయాన్ని ఎదిరించిన ఆయన పోరాట స్ఫూర్తి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం పండుగ



సాయన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, నగరపాలక సంస్థ కమిషనర్ బి. వంశీకృష్ణ, కార్పొరేటర్లు, సిబ్బందితో కలిసి సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పండుగ సాయన్నను జానపద కథనాల్లో 'తెలంగాణ రాబిన్‌హుడ్'గా అభివర్ణిస్తారని తెలిపారు. సంపన్న వర్గాల దోపిడీని ఎదిరిస్తూ పేదలు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిలబడిన ప్రజావీరుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, బలహీన వర్గాలకు అండగా నిలవాలనే ఆయన పోరాట తత్వం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహనీయుల జీవితాలు, త్యాగాలు, ప్రజల కోసం వారు సాగించిన పోరాటాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మేయర్ అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, సామాజిక బాధ్యత, ప్రజా సంక్షేమం వంటి విలువలను బలోపేతం చేయడంలో ఇటువంటి జయంతి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పండుగ సాయన్న ఆశయాలను స్మరించుకుంటూ ప్రజాసేవకు ప్రాధాన్యమివ్వాలని, సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బి. వంశీకృష్ణ, కార్పొరేటర్లు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టంపై సర్కారు తక్షణ కార్యాచరణ చేపట్టాలి

### రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

### కేంద్రంపై ఒత్తిడికి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి: బి.వి. రాఘవులు

నల్లగొండ, సెప్టెంబర్ 22 (అన్వేషనేత్రం): వర్షాభావంతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రితో సహా మంత్రులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల పరిస్థితిని పరిశీలించాలని, రైతులకు తక్షణ సహాయం అందించేలా కార్యాచరణ రూపొందించాలని కోరారు. గురువారం నల్లగొండ మండలం చెర్లపల్లి గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నాయకులు, రైతు సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.





ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ.. చెర్లపల్లిలో వరి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని, కొన్ని చోట్ల గింజలు కూడా సరిగా ఏర్పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెట్టిన రైతులకు కనీసం ఖర్చులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదన్నారు. పత్తి పంట కూడా వర్షాభావంతో ఎదుగుదల కోల్పోతోందని, వర్షాలు లేకపోతే పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 315 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని గుర్తుచేశారు. కేబినెట్ సమావేశాల్లో చర్చలకే పరిమితం కాకుండా మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల వాస్తవ పరిస్థితులను అంచనా వేయాలని సూచించారు. తాగునీటి సమస్యను పరిష్కరించడంతోపాటు పంట నష్టాలతో కుదేలైన రైతులకు పరిహారం అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 20 వేల కోట్ల నుంచి రూ. 30 వేల కోట్ల వరకు నిధులు కోరినట్లు చెబుతున్నారని, ఆ సాయం అందేలా అన్ని రాజకీయ పార్టీలు కలిసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని రాఘవులు అన్నారు. ఇందుకోసం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ వనరుల నుంచి రైతులకు తక్షణ సాయంగా ఎంత కేటాయిస్తారో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాలతోనూ చర్చించి, పంట నష్టపోయిన వారికి అత్యవసరంగా సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, తీగల సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, దండంపెల్లి సత్తయ్య, కొండ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక భరోసా.. మా ప్రభుత్వ బాధ్యత- సీ ఎం రేవంత్ రెడ్డి

శాంతిభద్రతల పరిరక్షణలో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే మా ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ వరకు ఎక్స్‌గ్రేషియాను ?1 కోటికి, ఎస్ఐ మరియు ఇన్‌స్పెక్టర్లకు ?1.25 కోట్లకు, డీఎస్పీ స్థాయి అధికారులకు ?1.50 కోట్లకు, ఎస్పీ మరియు ఐపీఎస్ అధికారులకు ?2 కోట్లకు పెంచడం ద్వారా అమరవీరుల త్యాగాలకు గౌరవం ఇస్తూ, వారి కుటుంబాలకు అండగా నిలిచే చర్యలు చేపట్టారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది. వారి కుటుంబాల సంక్షేమం, భద్రత కోసం మా ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు




## తుంగతుర్తి శాసనసభ్యులు గౌXX శ్రీ మందుల సామేలు గారి తేది: 23.10.2026 శుక్రవారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.

ఉదయం 09.00 గంటలకు జాజిరెడ్డి గూడెం మండలం అర్వపల్లి గ్రామములోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు

ఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబందిత అధికారులు, గ్రామ సర్పంచులు మండల అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూతన సర్పంచులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు,ఏఎంసి పి ఏ సీ ఎస్ చైర్మన్ లు ,డైరెక్టర్లు, ఐటీయూసీ , సేవాదళ్, ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా గ్రామశాఖ అధ్యక్షులు శాఖ గ్రంధాలయం చైర్మన్లు అనుబంధ సంఘాల నాయకులు, ప్రింట్ ః ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.

తదుపరి వివరాలు పర్యటన అనంతరం



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



## ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదు

వచ్చే ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డే క్రికెట్ వరల్డ్ కప్ పై టీమిండియా కెప్టెన్ శుభ్ మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిన్న వెస్టిండీస్ తో జరిగిన మూడో వన్డేలో భారత్ ఓటమి పాలైన నేపథ్యంలో గిల్.. వచ్చే వరల్డ్ కప్ లో జట్టు కూర్పుపై ఈ వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్ కోసం టీమ్ లో ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదని, త్వరగా కుదురుకోవాల్సి ఉందని జట్టులో ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. విండీస్ తో సిరీస్ గెల్చుకున్నా, మూడో వన్డేలో ఓటమి తర్వాత గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిజాయితీగా చెప్పాలంటే, ప్రయోగాలు చేయడానికి అంత సమయం లేదన్నాడు. తాము ఆడాలనుకుంటున్న జట్టు కూర్పుతోనే బరిలోకి దిగాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. తదుపరి సిరీస్ నాటికి తమకు కావాల్సిన ఆటగాళ్లందరూ అందుబాటులోకి వస్తారని ఆశిస్తున్నానని గిల్ తెలిపాడు. ప్రపంచ కప్‌లో తాము ఏ కూర్పుతో ఆడాలనుకుంటున్నామో, ఆ కూర్పుతోనే ఆడటం ప్రారంభించాలనుకుంటున్నామని తేల్చిచెప్పేశాడు. వాస్తవానికి విండీస్ తో సిరీస్ జరుగుతున్న సమయంలోనే 2026 ఆసియా క్రీడలు కూడా జరగడంతో, ఆ జట్టులో సభ్యుడిగా ఉన్న టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. అలాగే గాయం కారణంగా హార్దిక్ పాండ్యా కూడా జట్టుకు అందుబాటులో లేడు. వివిధ కారణాల వల్ల ఆటగాళ్లు జట్టుకు దూరమవ్వడం నిరాశ కలిగించే విషయమని గిల్ అభిప్రాయపడ్డాడు. దీంతో రాబోయే సిరీస్ లకు బుమ్రా, హార్దిక్ లను జట్టులోకి తీసుకుని ఆడించేందుకు గిల్ సిద్ధమవుతున్నాడు.

## మరో సిరీస్ నుంచి హార్దిక్ పాండ్యా అవుట్

ఆస్ట్రేలియా ఎ జట్టుతో పుదుచ్చేరి వేదికగా జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత ఎ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తాజా గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. అతని స్థానంలో ముంబైకి చెందిన సూర్యాంశ్ షెడ్గె ఎంపికయ్యాడు. ఈ నెల 6, 9, 11 తేదీల్లో టీమిండియా ఏ- ఆస్ట్రేలియా ఏ జట్ల మధ్య ఈ మ్యాచ్ లు జరుగనున్నాయి. తన సత్తా నిరూపించుకోవడానికి షెడ్గెకు సువర్ణావకాశాన్ని లభించినట్టయింది. హార్దిక్ పాండ్యాను వరుస గాయాల బెడద వదలట్లేదు. బెంగళూరు నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ టెస్ట్ సందర్భంగా అతని కుడి పిక్క భాగంలో తీవ్ర అసౌకర్యం తలెత్తింది. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతనికి మైల్డ్ ఇంట్రామెడుల్లరీ ఎడెమా సమస్య ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఫలితంగా.. రాబోయే న్యూజిలాండ్ పర్యటనకు సైతం అతను ఎంపిక కావడం అనుమానమే. ఈ సిరీస్ కంటే ముందే పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే పాండ్యా సుదీర్ఘ నిరీక్షణకు మళ్లీ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హార్దిక్ పాండ్యాతో పాటు హర్షిత్ రాణా కూడా ఇప్పట్లో కోలుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. గాయం కారణంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో ఉంటోన్నాడీ ఫాస్ట్ బౌలర్. దీనివల్ల ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్ సిరీస్ లను చేజార్చుకోవాల్సి వచ్చింది. ఆసియా గేమ్స్‌కూ దూరం అయ్యాడు. ప్రస్తుతం అతని ఫిట్ నెస్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే న్యూజిలాండ్ పర్యటనకు కూడా అందుబాటులో ఉండకపోవచ్చని చెబుతున్నారు.అటు షెడ్గె కూడా కొంతకాలం పాటు గాయాలతో సతమతం అయ్యాడు. కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. దేశవాళీ టోర్నీలకు దూరం అయ్యాడు. బెంగళూరులో బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో గడిపాడు. తాజాగా అతను పూర్తి ఫిట్ నెస్ సాధించడంతో బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తుది పరీక్షల అనంతరం పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు నిర్ధారణ కావడంతో నేరుగా పుదుచ్చేరిలో ఉన్న భారత-ఎ తో చేరాడు. ఈ ఏడాది ఐర్లాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే పర్యటనల్లో భారత్ తరఫున మూడు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు సూర్యాంశ్. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లోనూ భారత్ 'ఎ' తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడీ ఆల్ రౌండర్. అక్కడ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి అయిదు మ్యాచ్‌ల్లో 147 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా తరహాలోనే బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ రాణించే సత్తా అతనికి ఉంది.






RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




## అతనికి నేను ఒకే చెప్పేశా..

టాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టి దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటి అనుష్క శెట్టి. గ్లామర్ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటనకు ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ముఖ్యంగా అరుంధతి, బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాలు అనుష్కకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాయి. అయితే సినిమాల్లో ఎంత పాపులారిటీ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత విషయాల విషయంలో మాత్రం అనుష్క చాలా ప్రైవేట్‌గా ఉంటారు. తన వ్యక్తిగత జీవితం గురించి పెద్దగా మాట్లాడేందుకు ఇష్టపడని ఈ స్వీటీ.. అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటుంటారు. అలాంటి ఓ సందర్భంలో ఆమె చెప్పిన చిన్ననాటి ప్రేమ జ్ఞాపకం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్న అనుష్క.. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నట్లు సమాచారం. ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, 'ఐ లవ్ యు' అనే మాటకు అసలు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పుకొచ్చారు. ఆ మాట విన్న వెంటనే ఏం చేయాలో తెలియక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులో జరిగిన ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే చాలా అమాయకంగా, అందంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్యంలో మిగిలిపోయిన మధురమైన జ్ఞాపకాల్లో అదొకటని చెప్పడంతో.. అనుష్క అభిమానులు కూడా ఈ విషయాన్ని ఆసక్తిగా షేర్ చేస్తున్నారు.అనుష్క వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఆమె వివాహం ఎప్పుడు జరుగుతుంది.? ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నారు.? అనే ప్రశ్నలు అభిమానుల్లో చాలాకాలంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ఓ పాన్ ఇండియా హీరోతో అనుష్కకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు సందర్భాల్లో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే అలాంటి ప్రచారాలపై ఇద్దరూ పలుమార్లు స్పందిస్తూ తాము మంచి స్నేహితులమని స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. సినిమాల్లోకి రాకముందు అనుష్క ముంబైలో యోగా శిక్షకురాలిగా పనిచేశారు. ఆ సమయంలో దర్శకుడు పూరీ జగన్నాథ్ దృష్టిలో పడటంతో.. నాగార్జున హీరోగా తెరకెక్కిన 'సూపర్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతుంది.




## వారణాసిలో మరో సర్‌ప్రైజ్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434